# పర్మిట్లు ఉంటే..అర్ధరాత్రి మొరం తోలడమెందుకు..


లారీల్లో తీసుకెళ్తున్న మొరం....రాళ్ల తేడతెలియని మైనింగ్ ఏడీ

- మొరానికి రాళ్లకు తేడతెలియని మైనింగ్ ఏడీ
- అధికారుల అండదండలతోనే అర్ధరాత్రివేళలో మొరం దందా
- చర్యలకు వెనుకాడుతున్న అధికారులు
- మామూళ్ల మత్తులో పట్టించుకోని వైనం

**ఆంధ్రప్రభ బ్యూరో, ఉమ్మడి వరంగల్/గీసుగొండ**

మట్టి ఏదో..రాళ్లు ఏవో...తెడా తెలియని దుస్థితిలో మైనింగ్ శాఖ అధికారులు ఉన్నారు. గీసుగొండ మండలం మొగిలిచర్లగ్రామంలో అర్ధరాత్రివేళల్లో మొరం దందా చేస్తున్నా... అధికారులు పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు. వాళ్లు రాల్లుతోలుతుంటూ పేపర్ వాల్లు మొరం అని రాస్తున్నారు. అని మైనింగ్ ఏడీ వింతగా ప్రవర్తిస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. రాళ్ళు తోలుకోవడానికి మైనింగ్ శాఖ అధికారులు అనుమతులు ఇస్తే ..పగలే తోలుకోస్తుకదా..అర్ధరాత్రి వేళ్లల్లో, దొంగరాత్రి టిప్పర్లు నడపడంలో ఆంతర్యమేమిటి... గ్రామ స్థులు, ఏనే గుట్టల నుంచి మొరం తోలుతున్నారని, మొరం తోలడం వల్ల డస్ట్ ప్రభావంతో ప్రాణాలు పోతున్నాయని ఫిర్యాదులు చేసినా... పట్టించుకోని అధికారులు, మట్టికాదు..రాళ్లు అంటూ బుకాయింపులు చేయడంలో ఆంతర్యమేమిటిని మొగిలిచర్ల వాసులు నిలదీస్తున్నారు.

**రాళ్ళను బాజాప్తంగా తోలుకోవచ్చుకదా...**

మైనింగ్ అధికారులు సదరు కాంట్రాక్టర్ రాళ్లు తోడుకోవాడనికి పర్మిట్లు ఇచ్చారు.. నిజమే. మరీ అర్ధరాత్రివేళ్లలో టిప్పర్లు నడిపి ప్రజలను వాయుకాలుష్యం, శబ్ద కాలుష్యంతో ఇబ్బందులకు గురిచేయడంలోనూ అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నితున్నారు. మైనింగ్ అధికారులు బాజాప్తంగా అనుమతులు ఇచ్చినప్పుడు పట్ట పగలే రాచమార్గంగా బాజాప్తంగా తోలుకోవచ్చుకదా...పగలు తోలుకోకుండా అర్ధరాత్రి తోలుతున్నారంటే మైనింగ్ అధికారులు చెబుతున్నట్లు రాళ్లు, గ్రామస్తులు చెబుతున్నట్లు మొరమా..అనే విషయంపైన విచారణచేయకుండా పత్రికల వాళ్ళు తప్పులు రాస్తున్నారంటూ వింత ప్రశ్నలు వేస్తున్నారు.

**మామూళ్ల మత్తులోరాళ్లు, మొరమా..అనేది తేలువడంలేదు**

అధికారులు కాంట్రాక్టర్ నుంచి లక్షల్లో ముడుపులు తీసుకున్నాక...ఆమాముళ్ల మత్తులో కాంట్రాక్టర్ తోలుతున్నది రాళ్లా... మొరమన్నది తెలియకుండా మాట్లాడుతున్నారు. గ్రామస్తులు అనేకసార్లు వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌లొకూడా అడ్డగోలుగా మొరం తోలుతున్నారు..ప్రజల ప్రాణాలకు ముప్పువాటిల్లుతుందని ఫిర్యాదులు చేశారు. అటు జిల్లా అధికారులు, ముఖ్యంగా రెవెన్యూ విభాగం అధికారులు కూడా ఈమొరందందాపై స్పందించకపోవడంలో ఆంతర్యమేమిటి అని గ్రామస్తులు నిలదీస్తున్నారు.

**చర్యలకు వెనుకాడుతున్న అధికారులు...**

యథెచ్చగా అర్ధరాత్రి వేళల్లో మొరం దందా సాగిస్తున్న కాంట్రాక్టర్ అధికారులను తప్పుదోవ పట్టించి దందాచేస్తున్నా...ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని మొగిలిచర్ల వాసులు ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టర్ ఇచ్చిన ముడుపులు అడ్డువస్తున్నాయని గ్రామస్తులు బాహాటంగానే విమర్శిస్తున్నారు..మొరం తోలుతున్నారు... మొర్రో అంటూ అధికారులకు ఫిర్యాదులు చేసినా...పట్టించుకోకుండా మట్టి నా,,రాళ్లకు తేడ తెలియని మైనంగ్ శాఖలో ఏడిగా పని చేయడం అధికారిగా నిసిగ్గు మాట్లాడటం చూస్తుంటే ఆ అధికారి ఎంత పెద్దమొత్తంలోమామూళ్ల ముడుపులు తీసుకున్నాడోనని గ్రామస్థులు స్పష్టంచేస్తున్నారు. రాళ్లకు పిరమిషన్లు ఇచ్చినప్పుడు బాజాప్తంగా పట్టపగలే తోలుకోచ్చుకదా.. దొంగరాత్రి జనమంత పడుకున్నాక...వాహనాలతోశబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం, దుమ్ము, దూళీకాలుష్యం వచ్చేలా టిప్పర్లల్లో తోలడమేలా..అని మొగలిచర్ల వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మట్టి దందాపై జిల్లా అధికారులు స్పందించక పోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన శామంతుల శ్రీనివాస్


మంత్రి సురేఖకు వినతిపత్రం ఇచ్చిన శామంతుల శ్రీనివాస్

**కరీమాబాద్, జనవరి 20 (ఆంధ్రప్రభ)**

వరంగల్ నగరపాలక సంస్థ పరిది లోని శివనగర్ లో నూతన రోడ్ల విస్తరణ గురించి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ సోమవారం హైద్రాబాద్ లోని మంత్రి కొండా సురేఖ నివాసం లో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా నగర అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావుకు శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేటీఆర్ సేన వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా చిర్ర సుమన్‌గౌడ్

**భీమారం, జనవరి 20,(ఆంధ్ర ప్రభ)** కేటీఆర్ సేన వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన చిర్ర సుమన్ గౌడ్ నియమిస్తున్నట్లు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మంగని మనోహర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం చిర్ర సుమన్ గౌడ్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి గా నియామక పత్రాన్ని అందజేశారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ సూచించారు.

# వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అధ్యాపక శిక్షణ శిబిరం ప్రారంభం

**ఖిలావరంగల్, జనవరి 20 (ఆంధ్రప్రభ) :** నగరంలోని బొల్లికుంట వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నందు ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ (ఐఐఐసీ) అండ్ ఐసీటీ అకాడమీ వారి సహకారంతో కంప్యూటర్ సైన్స్ (డేటా సైన్స్) విభాగం వారు నిర్వహిస్తున్న సేల్స్ ఫోర్స్ ప్లాట్ ఫామ్ డెవలపర్ 1 అనే అంశంపై సోమవారం అధ్యాపక శిక్షణ శిబిరం ప్రారంభించబడింది. ఈనెల 20 నుండి 24 వరకు 5 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో వివిధ కళాశాల నుండి సుమారు 60 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. సేల్స్‌ఫోర్స్ ప్లాట్‌ఫామ్ డెవలపర్ 1 అనేది సేల్స్‌ఫోర్స్ ప్లాట్‌ఫామ్‌తో అనుభవం ఉన్న, వారి నైపుణ్యాలను ధృవీకరించాలనుకునే సేల్స్ ఫోర్స్ నిపుణుల కోసం ఒక సర్టిఫికేషన్. ఇది ప్రోగ్రామింగ్ భాషలు, లైటెనింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి వినియోగదారు ఇంటర్‌ఫేస్‌లు, అభివృద్ధి వ్యూహాలను సృష్టించే అభ్యర్థి సామర్థ్యాన్ని ధృవీకరిస్తుంది. ఐసీటీ అకాడమీ ముఖ్య వక్త కె ఆనంద్ మాట్లాడుతూ ఈ శిక్షణ మారుతున్న కాలానుగుణంగా ఎంతో ఉపయోగమని, ఎన్నో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ వివిధ అంశాల పై శిక్షణ ఇస్తున్నారు. సిఎస్ఈ డేటా సైన్స్ విభాగాధిపతి డా అయేషా భాను మాట్లాడుతు అధ్యాపకులకు భవిష్యత్తుపై అవగాహన ఉంటేనే సాంకేతకాభివృద్ధి సాధ్యమన్నారు. పారిశ్రామిక అనుసంధాన సహ డీన్ డా రాజు చింతకింది మాట్లడుతూ కాలేజీలో అధునాతన టెక్నాలజీస్ పైనా అధ్యాపకులకు, విద్యార్థులకు రియల్ టైమ్ ప్రాజెక్టులు, పరిశోధనల అభివృద్ధి కోసమని ఎన్నో బహుళజాతి కంపెనీలతో కలిసి పని చేస్తున్నామని, రాబోయే కాలంలో మరిన్ని సేల్స్‌ఫోర్స్, మైక్రోసాఫ్ట్ అజూర్ ఆర్టిఫిషియల్ ఇంజనీర్, పవర్ బిఐ, మొంగోడిబి వంటి నూతన శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఐసీటీ అకాడమీ తెలంగాణ మేనేజర్ షైక్ గౌస్ పాషా, శిక్షణ శిబిరం కో-ఆర్డినేటర్లు లక్ష్మి, లలిత, జరీనా బేగం వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.


శిక్షణ శిబిరానికి హాజరైన అధ్యాపకులు

# జిహెచ్ఎం రాములు పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్**

**కరీమాబాద్ జనవరి 20 (ఆంధ్రప్రభ)**

జెడ్ పి హెచ్ ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కే రాములుపై అయ్యప్ప ముసుగులో దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని టిఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21న జెడ్ పి హెచ్ ఎస్ తుక్కుగూడ రంగారెడ్డి జిల్లా ప్రధానోపాధ్యాయులు కే రాములు పై పాఠశాలలోకి దౌర్జన్యంగా అయ్యప్ప ముసుగులో ప్రవేశించి దాడి చేసిన వారిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి దాడిలో పాల్గొన్న వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో శివనగర్ హై స్కూల్ జిహెచ్ఎం పూస నరేంద్ర స్వామి,పిఎస్ హెచ్ఎం పాక విజయ్, డి తిరుపతి ఎస్ లక్ష్మీనారాయణ టి దేవరాజు పి రంగాచారి ,జి రాజు ,, జే అంజ సిహెచ్ సంపత్, కే సత్యనారాయణ కే ధనలక్ష్మి సుహాసిని బి భవాని ఎండి ఖలీల్ శారద కాంతిరేఖ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు .

## అంతర్జాతీయ గణిత కాన్ఫరెన్స్‌లో రామన్‌స్కూల్ విద్యార్థులు

**హనుమకొండ, జనవరి 20 (ఆంధ్రప్రభ)** హనుమకొండ ప్రాంతం సుబేదారిలోని రామన్ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల మైసూర్ వేదికగా నిర్వహించిన అంతర్జాతీయ గణితకాన్ఫరెన్స్‌లో పవర్ పాయింట్ ప్రదర్శనచేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీలు శ్రీచందన, యుక్తరీ,ఫ్రంశేప్స్‌టూ సోల్యూషన్ -జామెట్రిక్ ఇన్ సైట్స్ ఇన్‌టూ ఆన్ ఇక్వేషన్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రణయ్, సాయి, శ్రీఖర్‌ఎక్స్‌ప్లోరింగ్ ఏ ట్రాయాంగిల్ ప్రాబ్లం - అవాలైజింగ్ వేరియండ్స్ అండ్ మోడిఫికేషన్స్ సూర్యవైష్ణవి, లాస్యలు ఇన్వెస్టిగేటింగ్ ద అనా మలస్, బిహేవియర్ ఇన్ ఏ జమెట్రిక్ సిక్వెన్స్, ఆఫ్ పోలిగోన్స్ , మోహిత్, రమణీత్‌లు మాస్టరింగ్ ద బేస్ 3నంబర్ సిస్టమ్ - ఏఫన్ అండ్ ఇంట్రాక్టివ్ అప్రోచ్ విత్ కార్డ్స్, సంజన, రచన అనే విద్యార్థినీలు సింప్లిఫైయింగ్ కాంప్లెటిక్స్ - ఇన్నోవేటీవ్ ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రాజేష్‌కుమార్, డైరెక్టర్ పురుషోత్తంలతో పాటు ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్స్ స్రవంతి, రజిత విద్యార్థులను అభినందించారు.


**APTUS ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**
8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్, చెన్నై-600 010, ఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన**

**అనుబంధం-IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు **1. శ్రీమతి గైకాడి శ్రీలత, 2. శ్రీ గైకాడి రవీందర్ మరియు 3. శ్రీ కంచర్ల సమ్మయ్య వారికి డిమాండ్ నోటీసు తేది: 28-10-2024 జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు గృహ నిర్మాణ లోన్, లోన్ ఖాతా నెం. AJAM-MI0137299 కొరకు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.15,28,833/- (పదిహేను లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **18వ రోజు జనవరి, 2025న "లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **మొత్తం రూ.15,82,561/- (పదిహేను లక్షల ఎనభై రెండు వేల ఐదు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) 06-01-2025 నాటికి** మరియు ఆపై వడ్డీ కొరకు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.

హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

**స్థిరాస్తి వివరణ**

నెం.3-12 కలిగిన జిఎఫ్ ఆర్‌సిసి భవన ఇంటి విస్తీర్ణం 336.11చ.గ.లు (లేదా) 280.98చ.మీ.లు మరియు ప్లింత్ ఏరియా 850చ.అ.లు పిడిసిల్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ మొగుళ్ళపల్లి మండలం మరియు జయశంకర్‌భూపాలపల్లి జిల్లా, సబ్‌రిజిస్ట్రార్ ములుగుపరిధి, అసెస్‌మెంట్ నెం.259 & జిపి కోడ్ 213849 కలిగి ఉన్న ఖాళీ స్థలం పూర్తిగా. భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతపర్చిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** స్వంత ఖాళీ భూమి, **దక్షిణం:** దేవారావ్ యొక్క ఇల్లు, **తూర్పు:** స్వంత ఖాళీ భూమి, **పడమర:** జి.పి.రోడ్డు.

తేది : 18-01-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : పిడిసిల్ల ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513018 | ఈరేల్లి ఎన్.కొమురయ్య | తండ్రి కొమురయ్య | 15-4-75, పోతననగర్, వరంగల్, తెలంగాణ -506002 | 17-09-2024 | 2,08,430.60 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్